క్లుప్తంగా

గ్రీన్ క్లబ్ సేవలు అభినందనీయం



క్లబ్ సభ్యులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ క్లబ్ వారు చేపడుతున్న చర్యలు అభినందనీయమని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్లాస్టిక్ నిషేధం, వినాయక చవితికి అందరూ మట్టి విగ్రహాలు వాడాలని అవగాహన కల్పిస్తూ గ్రీన్‌క్లబ్ తయారు చేసిన కరపత్రాలను స్పీకర్ ఆవిష్కరించారు. క్లబ్ గౌరవ వ్యవస్థాపకుడు డి.గోపినాథ్, ప్రతినిధులు కె.వి.రమణ, అప్పారావు, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

6న చోడవరంలో జాబ్‌మేళా

చోడవరం రూరల్: ఈ నెల 6వ తేదీన చోడవరంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయనతోపాటు కో ఆర్డినేటర్ వి.అప్పలనాయుడు, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ హెచ్.సుధీర్ సోమవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాలలో జాబ్ మేళా జరగనున్నది. టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు ఉన్న నిరుద్యోగులెవరైనా ఈ మేళాకు హాజరుకావచ్చన్నారు. హెటిరోఫార్మా, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకు, జీఎల్ గ్రూపు అసోసియేట్స్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ వి.శ్రీనివాసరావును 9494791935 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

రక్తదాన శిబిరానికి స్పందన




దాతల నుంచి రక్త సేకరణ చేస్తున్న ప్రతినిధులు

చోడవరం రూరల్: వాసవీ క్లబ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విశాఖ ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంకు ప్రతినిధుల సహకారంతో వాసవీ క్లబ్ నిర్వాహకులు స్థానిక ఉషోదయా విద్యాసంస్థల ప్రాంగణంలో కార్యక్రమం చేపట్టారు. 15 మంది రక్తదానం చేశారు. వాసవీ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు శేషగిరిరావు, యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, పెనం రాజు, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు

దేవరాపల్లి : బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెనుగుపూడి డా.బీఆర్. అంబేడ్కర్ గురుకుల విద్యాలయం, దేవరాపల్లి బీసీ బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో కె.చంద్రశేఖర్ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. లో ఓల్టేజీ సమస్యతో మినరల్ వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. వంటశాల అపరిశుభ్రంగా ఉండడం, కాయగూరలు తాజాగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెనుగుపూడి గురుకుల విద్యాలయంలో వంటలను రుచి చూశారు. దేవరాపల్లిలోని బీసీ బాలుర వసతి గృహం భవనం ప్రమాదకరంగా ఉండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

వచ్చే నెల 2న మెగా రక్తదాన శిబిరం



వడ్డాదిలో రక్తదాన శిబిరం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట : వడ్డాదిలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కూటమి నేతలు పిలుపు నిచ్చారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున నిర్వహించే రక్త దాన శిబిరం గోడ పత్రికలను ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, జనసేన ఇన్‌చార్జి పి.వి.ఎస్.ఎన్ రాజు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు ఈర్లె శ్రీరామూర్తి ఆవిష్కరించారు.



దేవరాపల్లి : బోయిలకింతాడలో వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బాబూరావు



మాడుగుల రూరల్ : రాజన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పీసీసీ కార్యదర్శి కొండలరావు



మాడుగుల : వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీపీ రాజారామ్, రామధర్మజ

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఆ మహానేత అందించిన సేవలను స్మరించుకున్నారు. డా.వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదల ఇళ్ల వంటి పథకాలకు తోడు రైతుల శ్రేయస్సు కోసం అందించిన సాగునీటి పథకాలను గుర్తు చేసుకున్నారు. వాడవాడలా మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రైతు బాంధవా..సంక్షేమ ప్రదాతా..

శిరసా నమామి



చోడవరం : గాంధీగ్రామంలో వై.ఎస్.విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, పార్టీ నాయకులు

- డా.వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఘన నివాళులు
- పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, అభిమానులు
- ఊరూరా సేవా కార్యక్రమాలు



కె.కోటపాడు : మర్రివలసలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఈర్లె అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్

నర్సీపట్నం : డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ స్టేడియంలోని డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ సజీవంగా ఉన్నారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం రాజన్న ప్రవేశపెట్టిన గృహాలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలకు ఆయన కుమారుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రాణం పోసి జనరంజకమైన పాలన అందించారన్నారు. ఇపుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ పార్టీ అధ్యక్షుడు జగనన్న సారథ్యంలో ప్రజాసమస్యలపై పోరాడతామని గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌లు రామకృష్ణ, అప్పలనాయుడు, మాజీ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, మాజీ వైస్‌చైర్మన్ నర్సింహమూర్తి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిలర్లు బుల్లిదొర, సిరసపల్లి నాని, మహిళా విభాగం అధ్యక్షురాలు గణమ్మ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు డా.వైఎస్సార్ : ధర్మశ్రీ

చోడవరం : వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం గాంధీగ్రామం, చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టలేనన్ని సంక్షేమ పథకాలు వై.ఎస్.రాజశేఖరరెడ్డి అందించి ప్రజల హృదయాల్లో చిరస్మణీయుడుగా నిలిచారని ఈ సందర్భంగా అన్నారు. వై.ఎస్ ఆశయసాధనకే ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎంపీపీ అభ్యర్థి గాడి కాసు, సర్పంచ్ గాడి అప్పారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, చోడవరం పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్ బండి శ్రీను, పుల్లేటి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, పాల్గొన్నారు. గోవాడలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు వై.ఎస్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గాంధీగ్రామంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, సర్పంచ్ అప్పారావ పాల్గొన్నారు. వెంకన్నపాలెంలో మాజీ సర్పంచ్ సోమునాయుడు, ఎంపీటీసీ నంబారు శ్రీను పాల్గొన్నారు. లక్కవరంలో సర్పంచ్ వెంకటరమణ, గంధవరంలో సర్పంచ్ నర్సింగరావు, యాదవ సేవా సంఘం ఇన్‌ఛార్జి మొల్లి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు మొల్లి చిన అప్పలనాయుడు, అంబేరుపురంలోఎంపీటీసీల మాజీ ఫ్లోర్‌లీడర్ సూరిశెట్టి నాగదుర్గ గోవింద, ఎంపీటీసీ నాగేశ్వరరావు, సర్పంచ్ కార్లె ఈశ్వరమ్మ, నర్సాపురంలో మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, శీమునాపల్లిలో సర్పంచ్ భోగేష్, నర్సయ్యపేటలో సర్పంచ్ నాగబాబు, గౌరీపట్నంలో సర్పంచ్ చంద్రరావు, ముద్దుర్తిలో జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ లింగబాబు, దామునాపల్లిలో సర్పంచ్ బలిరెడ్డి నాగేశ్వరరావు, ఖండిపల్లిలో సర్పంచ్ రాజశేఖర్, పీఏసీఎస్ అధ్యక్షుడు సత్యారావు, లక్ష్మీపురంలో సర్పంచ్ గణపతినాయుడు, బెన్నవోలులో డీసీసీబీ డైరెక్టర్ మూడేడ్ల మహాలక్ష్మి శంకరరావు తదితరులు వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. రావికమతం మండలంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల మాజీ అధ్యక్షుడు కంచిపాట జగ్గారావు తదితరులు డా.వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

చీడికాడ: చీడికాడ బస్టాండ్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, ఎంపీపీ కురచా జయమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అప్పలరాజుపురంలో సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, జైతవరంలో మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కురచా కుమారి, ఖండివరంలో సీడీసీ చైర్మన్ సుంకర శ్రీను, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, బైలపూడిలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, దిబ్బపాలెంలో పార్టీ నేతలు సందారపు రమణబాబు, దారపు సత్యనారాయణ, జేబీపురంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి, గొల్లవిల్లి చిన్నమ్మలు ఆధ్వర్యంలో వై.ఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ శారదాజానకీరాం వైస్ ఎంపీపీ చిన్నమ్మలు పాల్గొన్నారు.

రోలుగుంట : డా.వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా కుసుర్లపూడి గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొల్లు సన్యాసినాయుడు, సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోలుగుంటలో జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ, కొవ్వూరులో ఎంపీపీ శ్రీనివాసరావు, శరభవరంలో పార్టీ మండల యువజన అధ్యక్షుడు దోసపత్ని రాజు, నిండుగొండలో మాజీ ఎంపీపీ సత్యనారాయణమూర్తి, జానకీరాంపురంలో కొప్పుల వెలమ మాజీ స్టేట్ డైరెక్టర్ టి.వి.రమణ, బుచ్చింపేటలో సత్తిబాబు వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దేవరాపల్లి : బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వేచలంలో సర్పంచ్ శతారినాయుడు, కొత్తపెంటలో రొంగలి వెంకటరావు, ఎం.అలమండలో సర్పంచ్ దాడి జగన్ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. మామిడిపల్లిలో సర్పంచ్ సూరినాయుడు, ములకలాపల్లిలో గొర్లి కొండలరావు, మజ్జి రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ వర్ధంతి కార్యక్రమాలు జరిపారు.

మాడుగుల రూరల్ : డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కేజేపురంలో వైఎస్సార్ విగ్రహానికి పాలసొసైటీ అధ్యక్షుడు, విశాఖ డెయిరీ ట్రస్టు డైరెక్టరు యల్లపు వెంకట శ్రీనివాసరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు మద్దాల వెంకట సత్యనారాయణ నివాళులు అర్పించారు. మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాళ్ల రాము, పంచాయతీ వార్డు సభ్యులు గోవిందరాజులు, వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో..

మాడుగులలో కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో రాజన్న వర్ధంతి కార్యక్రమం జరిపారు. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ రాష్ట్ర కార్యదర్శి పడాల కొండలరావు ఆధ్వర్యంలో మాడుగుల మార్కెట్టు ఆవరణలో గల రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ సెల్ కన్వీనర్ బుడబండి రాజు, నాయకులు అమరయ్యగుప్తా, యూత్ కాంగ్రెసు కన్వీనర్ ఏసురాజు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా వడ్డాది, మండల కేంద్రం బుచ్చెయ్యపేట, విజయరామరాజుపేట, రాజాం, దిబ్బిడి, తురకలపూడి, గున్నెంపూడి, మంగళాపురం, ఆర్.భీమవరం, సీతయ్యపేట, చిన అప్పనపాలెం, బంగారుమెట్ట, పొట్టిదొరపాలెం, పీపీ అగ్రహారం, కుముదాంపేట తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాల వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆపరేటివ్ అధ్యక్షులు, నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

నాతవరం: మండల కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ అప్పలరాజు, సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, గన్నవరంలో వైస్ ఎంపీపీ పైల సునీల్ పి.కె.గూడెంలో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌కి నివాళులర్పించారు.

మాడుగుల : ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన మహోన్నత వ్యక్తి దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ తాళ్ళపురెడ్డి వెంకట రాజారామ్ కొనియాడారు. సోమవారం పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ రామధర్మజ, మాజీ ఏఎంసీ చైర్మన్ కొండలరావు, పట్టణ అధ్యక్షుడు బొమ్మి శెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, ఎంపీటీసీలు విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, షేక్ ఉన్నీషా బేగం, సర్పంచ్ ఎడ్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మలలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, నాగాపురంలో సర్పంచ్ యలమంచిలి రఘురాం, ఎంపీపీ మణికుమారి ఆధ్వర్యంలో డా.వైఎస్సార్ వర్ధంతి జరిపారు. సర్పంచ్ రఘురాం, పార్టీ నేతలు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గొలుగొండలో సర్పంచ్ అప్పారావు, జోగుంపేటలో యూత్‌పార్టీ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, పార్టీ నేతలు వరహాలబాబు, జువ్వల దేముడు, అప్పారావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.

మాకవరపాలెం: దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండలంలోని తామరం, కొండల అగ్రహారం, రామన్నపాలెం, లచ్చన్నపాలెం, జంగాలపల్లి, గిడుతూరు, బయ్యవరం, తదితర గ్రామాల్లో నిర్వహించారు. తామరం జంక్షన్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీపీ రుత్తల లక్ష్మి, నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామన్నపాలెంలో సర్పంచ్ అయ్యప్ప, వైస్‌ఎంపీపీ రాజారావు, కొండలఅగ్రహారంలో పార్టీ సీనియర్ నేత రుత్తల యర్రాపాత్రుడు, మండల నేతలు చిటికెల రమణ, భద్రాచలం, ఎంపీటీసీ సభ్యుడు సర్వేశ్వరరావు, నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నా రు.

కె.కోటపాడు : దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి తన పాలనలో సంక్షేమం, అభివృద్ధితో ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేశారని మాడుగుల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అన్నారు. మర్రివలస గ్రామంలో సోమవారం నిర్వహించిన డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్‌తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ జెడ్పీటీసీ గంగునాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు వెంకటరావు పాల్గొన్నారు. చౌడువాడలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, ఎంపీటీసీ రాజేష్, రాజి శ్రీను, ఎ.కోడూరులో ఎంపీటీసీ గౌతమి, రొంగలినాయుడుపాలెంలో సర్పంచ్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ రామలక్ష్మి, గుల్లేపల్లిలో సర్పంచ్ బండారు దేముళ్లు, సింగన్నదొరపాలెంలో మాజీ ఎంపీపీ శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ లక్ష్మి, మాజీ సర్పంచ్ లెక్కల సూర్యనారాయణ డా.వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో నివాళులు అర్పించారు.



చీడికాడ : బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



గొలుగొండ : నాగాపురంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



బుచ్చెయ్యపేట : వడ్డాది జంక్షన్‌లో వైఎస్సార్‌కి నివాళులర్పిస్తున్న నాయకులు



రోలుగుంట మండలం కుసుర్లపూడిలో..



నాతవరం : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స, నాయకులు



మాడుగుల రూరల్ : కె.జె.పురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



మాకవరపాలెం మండలం తామరంలో..



దేవరాపల్లి మండలం వేచలంలో..



గొలుగొండ : ఏఎల్‌పురంలో వైఎస్ఆర్ వర్ధంతి



గొలుగొండ : చీడిగుమ్మలలో జెడ్పీటీసీ గిరిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి

అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయరూ..

రోలుగుంట: తమ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేసి సరుకులు తీసుకునే సౌలభ్యం కల్పించాలని అర్ల గిరిజన పంచాయతీ శివారు నీళ్లబంద, పీత్రుగెడ్డ గిరిజన మహిళలు తమ పిల్లలతో కలిసి డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే ఈ నెల 8 న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పీవీటీజీ సంఘం నాయకులు కిల్లో రాజు, కొర్రా సుబ్బారావు వారికి సంఘీభావం తెలిపారు.

వ్యవసాయ సూచనలు పాటించాలి

నాతవరం: తగు జాగ్రత్తలు చేపడితే తుపానుకు దెబ్బతిన్న పంట నష్టాన్ని నివారించవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత డాక్టరు భవాని అన్నారు. సోమవారం శృంగవరం ఎం.బి.పట్నం గ్రామాల్లో తుపాను దెబ్బతిన్న వరిచేలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మడిలో నీటిని బయటకు పంపేలా చూడాలని, ఎకరాకు 20కిలో యూరియా 20కిలోల మ్యూరెట్ పోటాష్ వేయాలని సూచించారు.

పశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు

చీడికాడ: ప్రతి రైతు తమ గ్రామాల్లో నిర్వహించే పశువుల్లో సంక్రమించే గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాలను వినియోగించుకోవాలని పశుసంవర్ధకశాఖ మాడుగుల ఏరియా సహాయ సంచాలకుడు డా.వి.చిట్టినాయుడు అన్నారు. సోమవారం మండలంలోని శిరిజాం శివారు ఎస్.ఎన్.పురంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు చూడి పరీక్షలు చేశారు.

ముంపు ప్రాంతాల పరిశీలన

నర్సీపట్నం: రావణాపల్లి జలాశయం కింద ఉన్న ముంపు ప్రాంతాల్లోని వరి పొలాలను వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీదేవి సోమవారం పరిశీలించారు. వరి పంటలో చేరిన వరదనీటిని బయటకు పంపించాలన్నారు. ఎకరానికి 30 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్ ఎరువులను వేసుకోవాలన్నారు. వర్షాలతో పంటకు పాముపొడ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున పొలం గట్లను శుభ్ర పరచుకోవాలన్నారు. పాముపొడ తెగులు నివారణకు ప్రోపికోనజోల్ 1ఎంఎల్ లేదా హెక్సాకోనజోల్ 2 ఎంఎల్ మందును లీటరు నీటికి కలిపి దుబ్బుకు తగిలేలా 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలన్నారు.

సకాలంలో వైద్యం అందించాలి

కె.కోటపాడు : ఎపిడమిక్ పరిస్థితుల దృష్ట్యా వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఎస్.అప్పలరాజు అన్నారు. చౌడువాడ పీహెచ్‌సీని సోమవారం పరిశీలించారు. తపాను కారణంగా గ్రామాల్లో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, జ్వరాలు, వాంతులు, విరేచనాలతో బాధపడేవారికి సకాలంలో వైద్యం అందించాలని అన్నారు.

పంటలు సంరక్షించుకోండి

రోలుగుంట : మండల రైతాంగం పొలంలో ఉన్న నీటిని వెంటనే తరలించుకుని సంరక్షించుకోవాలని మండల వ్యవసాయాధికారి కోరారు. భారీ వర్షాలకు ముంపునకు గురైన పొలాల్లో పంటల రక్షణకు సంబంధించి రైతులకు సూచనలు చేశారు. వరినాట్లు వేసి 20 నుంచి 40 రోజులై పిలకలు పెట్టే దశలో ఉన్నాయన్నారు. పంట భూమి నుంచి నీటిని తొలగించాక 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలన్నారు.

సీపీఐ ధర్నా

నర్సీపట్నం : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నిరసిస్తూ సీపీఐ నాయకులు సోమవారం ఆర్డీవో కార్యాలయం గేటు వద్ద ధర్నా నిర్వహించారు. కార్యాలయ ఇన్‌ఛార్జ్ ఏవో రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. సీపై జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరిచి, నిత్యావసర వస్తువుల ధరలను ఆరికట్టాలన్నారు. 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వం నాలుగు నాసిరకం సరుకులను పంపిణీ చేసి చేతులు దులుపుకొంటుందని విమర్శించారు.

కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక

దేవరాపల్లి: దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నేత్ర పక్షోత్సవాలను పురస్కరించుకొని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు పూజ్య మేఘన, రవితేజ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 17 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికి చేసి విశాఖ తరలించారు.

తుపాను నష్టాన్ని లెక్కించండి

నాతవరం: తుపాను కారణంగా దెబ్బతిన్న చెరువులు రోడ్లు, పంటపొలాలు, ఇళ్లను పరిశీలించి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ శ్రీనివాస్‌నాయుడు సూచించారు. సోమవారం ఆయన అధికారులతో సమావేశమై కలెక్టరు అదేశాల ప్రకారం అన్ని శాఖలు అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలు, పండ్ల తోటలు, చెరువులు, పంటకాలువలను పరిశీలించారు. విద్యుత్ అంతరాయం కారణంగా తాగునీటి పథకాలు పని చేయకపోతే జనరేటర్లు ఏర్పాటు చేసి మంచినీళ్ల సరఫరా చేయాలన్నారు.